**Hon’ble Vice-Chancellor Interacted with students of Dravidian University About NAAC visit**

**తేది: 08.08.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆగష్టు 9, 10, 11వ తేదీల్లో న్యాక్ కమిటీ సభ్యులు పర్యటిస్తున్న సందర్భంగా నూతన ఆడిటోరియంలో ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు విద్యార్థినీ విద్యార్థులతో బుధవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుల వారు మాట్లాడుతూ.... న్యాక్ కమిటీ పర్యటనలో ముందస్తు చర్యగా ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యార్థినీ విద్యార్థులు న్యాక్ కమిటీ మొబైల్ మెసేజ్‌లకు స్పందించి తిరిగి సమాచారం ఇచ్చి ద్రవిడ విశ్వవిద్యాలయానికి న్యాక్ కమిటీ సభ్యులు రావడానికి తోడ్పాటును అందించిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులతో న్యాక్ కమిటీ సభ్యులు సమావేశమై ముఖాముఖి కార్యక్రమాన్ని చేపడుతారని, క్రమశిక్షణతో మెలుగుతూ వాటికి తగిన విధంగా సమాధానాలు ఇస్తూ కమిటీ సభ్యులకు సహకరించి విశ్వవిద్యాలయానికి న్యాక్ గుర్తింపు రావడానికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, పిఆర్ఓ డా.యం.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





